# మీలో ఒకడిని.. మరోసారి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- నార్కట్‌పల్లి మండలంలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డితో కలిసి ప్రచారం



నార్కట్‌పల్లి : బ్రాహ్మణవెల్లంలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పక్కన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి

నార్కట్‌పల్లి, నవంబర్ 25 : మీలో ఒకడిని.. మీ కష్టసుఖాల్లో తోడుగా ఉంటా.. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ నకిరేకల్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. నార్కట్‌పల్లి, ఔరవాణి, బ్రాహ్మణ వెల్లెంల గ్రామాల్లో జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డితో కలిసి శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. గ్రామస్తులు పూలమాలతో సత్కరించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అహర్నిశలు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారానని స్పష్టం చేశారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచానని అన్నారు. ఎన్నోఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతోనే పూర్తి చేశారన్నారు. లక్ష ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ యానాల అశోక్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, సర్పంచులు యానాల మాధవి పాల్గొన్నారు.

## ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి : చిరుమర్తి

రామన్నపేట : ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని, బీఆర్‌ఎస్ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని బీఆర్‌ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని లక్ష్మాపురం, కొత్తగూడెం గ్రామాలతో పాటు పట్టణ కేంద్రంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల కూడళ్లలో మాట్లాడుతూ.. సుస్థిరమైన ప్రభుత్వం బలమైన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఆయనతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. తెలంగాణ ప్రజలు విజ్ఞులని 3 గంటల కరెంట్ ఇస్తామంటున్నా కాంగ్రెస్ కావాల్నో 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్‌ఎస్ ప్రభుత్వం కావాల్నో ఆలోచించి ఓటు వేయాలని కోరారు ఎన్నికల ముందు రైతు బంధు పథకాన్ని నిలిపి వేయాలని కాంగ్రెసోళ్లు అడ్డంకులు సృష్టించిన సీఎం కేసీఆర్ ప్రభుత్వం రైతుల పక్షాన పోరాడి రైతుబంధు పథకానికి ఎన్నికల కమిషన్‌ను ఒప్పించారన్నారు. డబ్బులను రైతుల ఖాతాల్లో సోమవారం డబ్బులు జమ కానున్నాయన్నారు. రైతులకు అండగా ఉండే ప్రభుత్వానికి మద్దతు పలకాలన్నారు. గ్రామాలు ప్రశాంతంగా అభివృద్ధి సాధించాలంటే ధర్మంకోసం పనిచేసే తనను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మెన్ నంద్యాల భిక్షం రెడ్డి, మండలప్రధానకార్యదర్శి పోశబోయిన మల్లేశం, సర్పంచులు ఉప్పు ప్రకాష్, ఎడ్ల మహేందర్‌రెడ్డి, బందెల రాములు, అంతటి రమేష్, బత్తుల శంకరయ్య, ముక్కాంముల దుర్గయ్య, సాల్వేరు అశోక్, కొండల్‌రెడ్డి, బద్దుల రమేశ్,ఎస్‌కే చాంద్, యువజన సంఘం మండలాధ్యక్షుడు బత్తుల వెంకటేశం, పట్టణ అధ్యక్షకార్యదర్శులు పోతరాజు సాయికుమార్, జాడ సంతోష్, ఉప సర్పంచులు బత్తిని మహేశ్, గండికోట ఆంజనేయులు గ్రామశాఖ అధ్యక్షులు కోయగూరి వెంకటేశ్, బద్దం శ్రీను, పులిపలుపుల వీరస్వామి, అనంతచారి, బద్దం గోపాల్ పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : బ్రాహ్మణవెల్లం గ్రామంలో సభకు హాజరైన ప్రజలు



నకిరేకల్ : మాట్లాడుతున్న ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

# ఉమ్మడి నల్లగొండలో 12 సీట్లు బీఆర్‌ఎస్‌వే..

- రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్

నకిరేకల్, నవంబర్ 25 : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీఆర్‌ఎస్ 12కు 12 సీట్లు గెలుస్తున్నదని, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవడం ఖాయమని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య ధీమా వ్యక్తం చేశారు. నకిరేకల్ బీఆర్‌ఎస్‌కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు అభివృద్ధి నిరోధకులు అని, నిన్న జరిగిన కాంగ్రెస్ సభ అట్టర్‌ప్లాఫ్ అయిందన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి గెలిస్తేనే నియోజకవర్గంగా ప్రశాంతంగా ఉంటుందని ప్రజలు చెప్పుకొస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ సభ జరిగిన దాంట్లో పావుల వంతు కూడా కాంగ్రెస్ సభ జరగలేదన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరమర్తి లింగయ్య భారీ మెజార్టీతో గెలవబోతున్నాడన్నారు. నకిరేకల్‌లో శుక్రవారం పెట్టిన కాంగ్రెస్ సభ అట్టర్‌ప్లాఫ్ అయిందన్నారు.

### ఓటమి భయంతోనే కాంగ్రెస్ దాడులు

మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటమి భయంతోనే మొన్న బీఆర్‌ఎస్ కార్యకర్త గూడపూరి సురేశ్‌పైన, నిన్న నకిరేకల్ పట్టణంలో తమ ప్రచార రథంపై కాంగ్రెస్ నాయకులు ధ్వంసం చేసి డ్రైవర్‌పై విచక్షణరహితంగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చిరుమర్తిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు సామ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు యానాల లింగారెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాదరి కిశోర్‌ను మరోసారి ఆశీర్వదించండి

- జడ్పీటీసీ ఎర్ర రణీలాయాదగిరి



శాలిగౌరారం: ఇటుకులపహాడ్‌లో అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ రణీలా, ఎమ్మెల్యే సతీమణి కమల

శాలిగౌరారం, నవంబర్ 25 : తుంగతుర్తి ఎమ్మెల్యేగా గాదరి కిశోర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాలని జడ్పీటీసీ ఎర్ర రణీలాయాదగిరి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మామిడి తేజస్వి కోరారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కు మద్దతుగా మండలంలోని వల్లాల, ఇటకుల పహాడ్ గ్రామాల్లో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సతీమణి కమల మండల మహిళా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ కందుల అనిత, మాజీ జడ్పీటీసీ అయితగోని సునీతావెంకన్నగౌడ్, దాసరి ప్రమీల, మామిడికాయల జయమ్మ, నాయకులు మామిడి సర్వయ్య, కౌసల్య, గంట శంకర్, చివుట సైదులు, సుల్తాన్ ఎల్లయ్య, అక్కెనపెల్లి శ్రీరాములు, అల్లి రామ్మోహన్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిరుమర్తిని గెలిపించాలని ప్రచారం



నకిరేకల్‌లో నమూనా ఈవీఎం బ్యాలెట్‌పై కారు గుర్తుపై చూపుతూ ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్



కట్టంగూర్ : పిట్టంపల్లి ఎస్సీ కాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



నార్కట్‌పల్లి : మండలకేంద్రంలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి కూతురు మానస



కేతేపల్లి: భీమారంలో ఓటు అభ్యరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



చిట్యాల : పేరెపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ సునీతావెంకటేశ్

నకిరేకల్, నవంబర్ 25 : ఎన్నికల సమీపిస్తుండడంతో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం విస్తృతం చేసింది. అన్ని మండలాల్లో ఆ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తున్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మరోసారి గెలిపించాలని కోరుతున్నారు. నకిరేకల్ పట్టణంలోని పలు వార్డులలో శనివారం మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని మోదినిగూడెం గ్రామంలో బీఆర్‌ఎస్ యూత్ మండలాధ్యక్షుడు పేర్ల కృష్ణకాంత్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు వలిశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చీమట పవన్ పాల్గొన్నారు.

కట్టంగూర్: మండలంలోని కల్మెర, ఈదులూరు, పిట్టంపల్లి, కట్టంగూర్, పందనపల్లి, ముత్యాలమ్మగూడెం గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లి చిరుమర్తి లింగయ్యకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచులు పనస సైదులు, సిరిగిరెడ్డి వినోదాశేఖర్‌రెడ్డి, మండల మరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ జానీపాషా, ఉప సర్పంచులు గుండమల్ల సుమలతారామస్వామి, ఆకటి వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు చీర రవికుమార్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కూతురు మానస ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా చిరుమర్తిని మరోసారి గెలిపించాలని కోరారు. చెర్వుగట్టు ఆవాస గ్రామం గుమ్మళ్లబావిలో సర్పంచ్ మల్గ బాల కృష్ణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దోనాల శంకర్ రెడ్డి, పెద్దిరెడ్డి నారాయణ రెడ్డి, గోదాల వెంకట్ రెడ్డి, లింగస్వామి పాల్గొన్నారు.

కేతేపల్లి : భీమారం బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి చిముట వెంకన్నయాదవ్, సర్పంచ్ బడుగుల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

చిట్యాల : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురంలో చిరుమర్తి లింగయ్య కుమారుడు మనోజ్, ఆదిమల్లయ్య, కూరెళ్ల లింగస్వామి, పందిరిగీతారమేశ్, పాటి మాధవరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, పొన్నం లక్ష్మయ్య ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ కొలను సునీతావెంకటేశ్ పేరెపల్లి ప్రచారం నిర్వహించారు. ఉరుమడ్లలో బీఆర్‌ఎస్ ఉద్యమ నాయకుడు పల్లపు బుద్ధుడు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, జన్నపాల శ్రీను, ఉయ్యాల నరేశ్, పాకాల దినేశ్ ప్రచారం చేశారు. చిట్యాల 5వ వార్డులో గుండెబోయిన సైదులు, కడారి సత్యనారాయణ, గిరి, ఎడ్ల శ్రీశైలం ప్రచారం చేశారు. వట్టిమర్తిలో మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.